# గమనం

— టి. లలితాప్రసాద్



మొన్న మధ్యాహ్నం ఎర్రటి ఎండలో అతను అలా వెళుతున్నాడు. ఆ దారి అతనికి కొత్త కాదు—ఎండైనా వర్షంలోనైనా!

సరిగ్గా ఈ రోజుకి ఆ దారంట మూడు సంవత్సరాలుగా పోతున్నాడు. అయితే ఎటు ఏమున్నాయో అతనికి తెలియదు. తెలిసిందల్లా ఒక్కటే అలా పది హేను నిమిషాలు నడిస్తే ఎడం పక్క ఓ మలుపు ఆ మలుపులో చిన్న పోస్ట్‌డబ్బా దానికెదురుగా ఓ చిన్న మేడ ఇల్లు.

ఆ ఇల్లు అతనికో గుడి. అందులో దేవుడి పేరు మణి (పూర్తి పేరు అతనికీ...!) ఈ దేవుడు ఇతను కోరుకునే వరాలు అంత సులభంగా ఇవ్వడు. అందు బాటులోనైనాసరే. అందుచేత ఊరికే పాలుపోయగానే వరాలిచ్చేడానికి మణి అంతటి దేవుడూ కాదు. మణం టే నిజంగా అతనికి పెద్ద అసహ్యం. అందుకు కారణం మణికి మానవత్వం, కరుణా అనేవి తెలియవు. ఒక్క మనీపర్సులోనే జోగుతాడు గనుక! మణిని చిరునవ్వుతో పలకరిస్తూ వెళ్ళేటప్పుడు గంపెడు దుఃఖాన్ని మోసికెళ్ళడం అతనికి పరిపాటి. అసలు వీళ్ళిద్దరి మధ్య సేతువు ఓ ఎర్రటి కార్డు. దాని మీద ఎంప్లాయ్‌మెంట్ వారి తాలూకూ కొన్ని ముద్రలు వుంటాయి. ఇంతకుముందు మణి అతన్ని మార్వాడీలా కోపగిస్తే చంపాలనేంతగా ఉద్రేకం వచ్చింది.

కాని అదే నిజమైతే...అతను జైలుపాలు, మరి అమ్మా...చెల్లెలూ...ఎక్కడో దాగిన సహనం ఇన్నాళ్ళూ రక్షిస్తోంది.

'...అబ్బా...'

'పగటికలలు కనకు...'

రోడ్డు మీద వేగంగాపోతూ ఓ ఆటో అతన్ని తోసింది. రాళ్ళగుట్ట తన్నింది. రక్తం వచ్చింది.

'టైమెంత సార్'

'మూడు దాటింది చాలా...'

అతని వాలకం చూస్తే దారినపోయే వారికీ చిరాకే. టైం పరిగెడుతోంది. కాని అతనే ఇంకా కుంటినడక. ఇంకో పది నిమిషాలే మిగిలింది. ఆ తర్వాత మణి వుండనన్నాడు. ఎవరొచ్చి తీసుకెళతారు? పరిగెత్తే ప్రయత్నం చేశాడు. నవ్వొచ్చింది. చిన్నప్పుడు స్కూల్లో ఆటల పోటీల్లో ఏదో ప్రైజ్ కూడా వచ్చింది. కాని ఆ ఉత్సాహం ఓపిక ఏవీ? సమస్యలు, ఆలోచనలూ అతన్ని, అతని ఉత్సాహాన్ని మింగేశాయి. ఎలా విడిపించుకోవడం. అన్నింటికీ మణె అతని సమస్యల పరిష్కార బాణం. కాని మణికి అతనో ఆటబొమ్మ.

ఇంతలో గుడి...రెండు నిమిషాలు ఆయాసం తీర్చుకుని రుమాలుతో మొహం తుడుచుకుని కాలింగ్ బెల్ నొక్కాడు.

'ఎవరూ...' ఆడగొంతు

'.....'

మళ్ళీ బెల్.

ఈసారి ఎవరో కొట్టినట్టు తలుపులు తెరచుకున్నాయి. ఆ వచ్చిన స్త్రీ అతన్ని వాళ్ళింటికొచ్చే కొన్ని పురుగులతో పోలుస్తూ...

'ఎవరూ...ఎవరు కావాలి?'

'మణి గారూ...'

'అబ్బబ్బ క్షణం విశ్రాంతి తీసుకోనివ్వరు గదా..'

విశ్రాంతి...అవును...విశ్రాంతి తీసుకోవాలి...

'తన జీవితాన్ని మనస్సుని డబ్బుతో ముడిపెట్టి నాశనం చెయ్యడంతో అలసిపోయాడు. ఇక విశ్రాంతి అవసరం'

అతన్ని చూసి సూర్యుడు కళ్ళు ఎర్రగా చేసుకుని దిగిపోతున్నాడు. పరుచుకుంటూ చీకటి తెర పొమ్మంది అతన్ని. అతని రోదన ఈ అడవిలో వినేదెవరు? ●


డ్రాయింగ్ సాంకేతిక పరీక్షలో శిక్షణ పొందండి
విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు
ఉచిత శిక్షణా కళాశాల

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖవారి డ్రాయింగ్ పరీక్షకు తెలుగులో 3 నెలలు POSTAL ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబడును మొత్తముఖాళీలు 500 SC ST. BC లకు 200 శిక్షణలో చేరినవారికి ప్రింటెడ్ బుక్స్, ఆర్ట్స్ ఉచితముగా POST లో పంపబడును

విద్యార్హత. 7th PASS 8.9. SSC, INTER, HSC, PUC, MATRIC, SSLC, DEGREE. ITI పాస్ లేదా ఫెయిల్ అయిన స్త్రీ, పురుషులు అర్హులు

ఉద్యోగములు:- శిక్షణ పొంది ప్రభుత్వపరీక్ష పాసైనవారు DRAWING MASTERS, TRACERS, ARTISTS గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములలోను ప్రైవేట్ సంస్థలలోను దినపత్రికలలో నెలకు రూ॥ 1000/- నుండి 1200/- వరకు పొందవచ్చును మీస్వశక్తిపై ఆర్టిస్టు, పెయింటర్సు, కార్టూనిస్టులుగా స్థిరపడవచ్చును

శిక్షణ పొందగోరు అభ్యర్థులు అప్లికేషన్ వివరములకొరకు 10 రోజులలో రూ॥ 5/- M O ద్వారా పంపి పొందవచ్చును.

★ ఈ పరీక్షలు SBTET వారు రాష్ట్రములో 38 సెంటర్సులలో ప్రతి సంవత్సరము JUNE లో లోయర్ DECEMBER లో హయ్యర్ నిర్వహించబడును

NOTE: ప్రస్తుతము SSC. INTER. DEGREE PASS లేదా FAIL అయి ఖాళీగా ఉన్నవారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగము.

ఫోన్: 512

PRINCIPAL:
S.V.T.A.T. COLLEGE.
(Govt. Regd. & Recognised) Post Box 30.
CHILAKALURIPET-522 616